## శనగలు ఉపోద్ఘాతము:

మన రాష్ట్రంలో రబీ కాలం లో పండించే ఆహరాలలో శనగ ముఖ్యమైనది .శీతా కాలంలో కేవలం మంచు తో పెరిగె శనగ పంట మన రాష్ట్రంలో పలు ప్రాంతాలలో అధిక దిగుబడి నివ్వడం వల్ల ఈ పంట విస్తీర్ణం బాగా పెరిగింది.

ఈ పంటను ఎక్కువగా గుంటూరు ,ప్రకాశం మరియు కర్నూలు జిల్లాలలో పండిస్తున్నారు .ఈ పంట నల్ల రేగడి భూముల్లో సాగుచేయబడుతుంది . రాష్ట్రంలో శనగ విస్తీర్ణం సుమారుగా 8.0 లక్షల ఎకరాలు .ఉత్పత్తి 3.55 లక్షల టన్నులు .దిగుబడి ఎకరాకు 440 కిలోలు .శనగ గింజల ఉత్పత్తి విలువ 643 కోట్ల రూపాయలు.

## నేలలు

సారవంతమైన నల్లరేగడి నేలలు శనగ పంటకు అనుకూలం.నల్లరేగడి నెలల్లో నిలువ ఉండే తేమను ఉపయోగించుకుంటు సితకాలంలో మంచుతో మెక్కలు పెరుగుతాయి.

## నేల తయారి

తొలకరిలో వేసిన పైరును కోసిన తర్వాత భూమి నాగలితో ఒకసారి ,గోర్రుతో రెండుసార్లు మెత్తగా దున్ని చదను చేయాలి .

## విత్తే సమయం:

అక్టోబర్-నవంబర్ , నవంబర్ తర్వాత విత్తిన ఎడల దిగుబడి తగ్గుతాయి .

## విత్తటం:

గొర్రుతోగాని ,బుర్రలతోగాని ,జడ్డిగంతోగాని విత్తుకోవాలి .పదను తక్కువగాఉన్నప్పుడు నాగలితో కూడా విత్తుకోవచ్చు .

## విత్తన శుద్ధి:

ఎండు తెగులున్నచోట కిలో విత్తనానికి 4గ్రా .ట్రైకోడేర్మా విరిడేను వాడితే మంచి ఫలిత ముంటుంది .రైజోబియం కల్చర్ విత్తనానికి పట్టించి విత్తితే రైజోబియం లేని భూముల్లో 20-30 శాతం అధిక దిగుబడి పొందవచ్చు .8 కిలోల విత్తినానికి ఒక రైజోబియం పాకెట్ (200గ్రా )వాడాలి.

## విత్తే దూరం:

30x10 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి .

## క్రాంతి (ఐ.సి.సి.సి.-37):

పంటకాలం 100-105 రోజులు .దిగుబడి ఎకరాకు 8-10 క్వింటళ్ళు .గుబురుగా పెరుగుతుంది .గింజలు మధ్యస్థ లావుగా ఉంటూ ఎండు తెగులును తట్టుకో గల దేశీయ రకం .

## శ్వేతా (ఐ.సి.సి.వి.-2):

పంటకాలం 80-85 రోజులు .దిగుబడి ఎకరాకు 6-7 క్వింటళ్ళు.త్వరగా కాపుకు వచ్చే రకం .ఎండు తెగులును తట్టుకొనే కాబూలి రకం .ఆలస్యంగా వేసుకోవాడానికి అనుకూలం.

## అన్నెగిరి:

పంటకాలం 100-110 రోజులు .దిగుబడి ఎకరాకు 7-9 క్వింటళ్ళు .మొక్క గుబురుగా పెరిగి ,కొమ్మలు ఎక్కువగా వేస్తుంది .గింజలు గోధుమ రంగులో నున్నగా లావుగా ఉంటాయి.

## జ్యోతి :

పంటకాలం 100-110 రోజులు .దిగుబడి ఎకరాకు 6-7 క్వింటళ్ళు,మొక్క క్రింద నుండి గుబురుగా కొమ్మలు వేస్తుంది .గింజలు గరుకుగా ,మధ్యస్థ లావుగా గోధుమ రంగులో ఉంటాయి.

## ఐ.సి.సి.వి-10

పంటకాలం 100-110 రోజులు .దిగుబడి ఎకరాకు 8-10 క్వింటళ్ళు.మొక్క నిటారుగా పెరిగి బాగా కొమ్మలు వేస్తుంది .ఎండు తెగులును బాగా తట్టుకొంతుంది.వేరు కుళ్ళు తెగులును కొంత వరకు తట్టుకొంతుంది.ముందుగా (అక్టోబర్ లో )వేసుకోవాడానికి అనుకూలం.

## కె.ఎ.కె.-2:

పంటకాలం 95-100 రోజులు .దిగుబడి ఎకరాకు 8-10 క్వింటళ్ళు .లావు గింజ కల కాబూలీ రకం .మొక్క ఎత్తుగా పెరుగుతుంది .

## ఫూలే,జి -95311:

పంటకాలం 95-100 రోజులు .దిగుబడి ఎకరాకు 7-8 క్వింటళ్ళు.కాబూలీ రకం .గింజలు లావుగా ఉంటాయి.

## జె.జి ,11:

పంటకాలం 100-110 రోజులు .దిగుబడి ఎకరాకు 8-10 క్వింటళ్ళు.ఎండు తెగులను తట్టుకంతుంది .లావుపాటి గింజలు గల దేశీయ రకము .

## లామ్ శనగ :

పంటకాలం 90-95 రోజులు .దిగుబడి ఎకరాకు 8-10 క్వింటళ్ళు.లావు గింజ కల కాబూలీ రకం.మొక్క ఎత్తుగా పెరుగుతుంది .

## ఎరువులు:

ఎకరాకు 8 కిలోల నత్రజని,20 కిలోల భాస్వరం మరియు 16 కిలోల గంధకాన్ని ఇచ్చే ఎరువులను చివరిదుక్కిలో వేసుకోవాలి.

## సాగు నీటి యాజమాన్యం:

శనగ వర్షధారపు పంట .తేలికపటి నీటి తడులు ఇచ్చి అధిక దిగుబడులను పొందవచ్చు .నీటి తడులు పెట్టెటతప్పుడు నీరు నిలవకుండా చూడాలి .పుట దశ ముందు ఒకసారి ,కాయదశలో మరోసారి నీటి తడి ఇవ్వాలి .

**కలుపు నివారణ, అంతర కృషి:**

విత్తేతముందు ఫ్లూక్లోరలీన్ 45% ఎకరాకు లీటరు చొప్పున పిచికారి చేసి ,భూమిలో కలియదున్నాలి లేక పెండమిథాలీన్ 30% ఎకరాకు 1.0-1.5 లీటర్లు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజున గాని పిచికారి చేయాలి . విత్తిన 20 ,25 రోజులప్పుడు గొర్రు తో అంతరకృషి చేయాలి .